## మామిడి పండ్లలో విలువైన పోషకాలు

- జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూదన్



5


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 09 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# అట్టహాసంగా ప్రారంభమైన లలితా జూవెల్లరీ షోరూం..





- నమ్మకానికి , నాణ్యతకు చిరునామా లలితా జువెల్లరీ..
- ఖమ్మంలో 60వ బ్రాంచ్ షోరూంను ప్రారంభించిన మంత్రులు తుమ్మల, పొంగులేటి
- డబ్బులు ఎవరికి ఊరికే రావు...
- లలితా జ్యూవెలరీ షోరూమ్స్ అధినేత డా. ఎం కిరణ్ కుమార్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నమ్మకానికి , నాణ్యతకు చిరునామా... లలితా జువెల్లరీ షోరూమ్ అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు.. శనివారం ఖమ్మంలోని లలితా జువెల్లెరి 60 వ బ్రాంచ్ ప్రారంభోత్సవం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శుభసూచికమని, లలితా జ్యూవెల్లరీ అధినేత కిరణ్ కుమార్ సేవలు పశంసనీయమైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.. 41 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యూవెల్లరి అని వారన్నారు.. తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలను అందించేందుకు సిద్ధంగా ఉందని, తద్వార ప్రజలు పెద్దమొత్తంలో తమ కష్టార్జితాన్ని ఆదామిగతా 2లో..

## బీసీలంటే అంత చిన్నచూపా..?

- 53శాతం ఉండాల్సిన 46 శాతానికి ఎలా తగ్గిపోతారు...?
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఫైర్
- రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ సర్వేలపై ప్రధాని మోడీని కలుస్తామని ధ్వజం
- బీఆర్ఎస్ ముఖ్యులతో కలిసి సీఎస్‌కు పలు డిమాండ్లతో వినతిపత్రం

3





## భారత పౌరుల గౌరవాన్ని కాపాడటంలో కేంద్రం విఫలం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్
- మోడీ, ట్రంప్ దిష్టి బొమ్మలు దహనం

5

## రెండు లక్షల రుణమాఫీ చేయాలని ధర్నా

3





4

## జాతి ఔన్నత్యాన్ని పెంపోందించాలి:తుమ్మల

## ఐక్య ఉద్యమాలతోనే ఇండ్ల స్థలాలు సాధ్యం

- దశల వారి ఉద్యమాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలి
- జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు
- యుద్ధభేరి మోగించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు






**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మూడు దశాబ్దాల జర్నలిస్టుల సొంతింటి కల సహకారం చేసుకునేందుకు జర్నలిస్టులు ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఖమ్మం స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన శనివారం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకోసం జరిగిన యుద్ధభేరి సన్నహాక సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పాల్గొని ప్రసంగించారు. అనేక ఏండ్లుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగించటం బాధాకరమని అన్నారు. ఇప్పటికే అనేకమార్లు మంత్రులను, అధికారులను సంప్రదించామని కానీ అనుకున్న లక్ష్యం ఇంకా నెరవేరలేకపోవడం బాధను కలిగిస్తుందన్నారు. మూడు ప్రధాన జర్నలిస్ట్ యూనియన్లు అయిన ఐజేయు, టీజేఎఫ్, ఫెడరేషన్ తో పాటు హౌసింగ్ సొసైటీ కృషితో అధికారుల ఆమోదంతో ఏ అడ్డంకి లేకుండా ఇండ్ల స్థలాలు వచ్చాయనుకున్న సందర్భంలో కుంటి సాకులతో అడ్డు పడడం తీవ్ర నిరాశలకు లోనయ్యామని అన్నారు. మూడు ప్రధాన యూనియన్లు, హౌసింగ్ సొసైటీ తో పాటు ప్రెస్ క్లబ్ కమిటీతో కలసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్రెస్ క్లబ్ వేదికగా యుద్ధభేరి మోగించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, టీజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు అమరవరపు కోటేశ్వరరావు, పసుపులేటి సత్యనారాయణ, హెచ్ఎంటీవీ గణేష్, సీనియర్ సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారులు నామా పురుషోత్తం, బిక్కి గోపి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, జర్నలిస్ట్ నాయకులు టీఎస్ చక్రవర్తి, ఎస్.కె జానీపాషా, మేడి రమేష్, గోవింద్, సంతోష్, పాశం వెంకటేశ్వర్లు, పానకాలరావు, అంతోటి శ్రీనివాస్, ఖాసిం, ప్రభాకర్ రెడ్డి, మందుల వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరరావు, నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకట్ రెడ్డి, బాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బిక్షం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన లలితా జూవెల్లరీ షోరూం..





(మొదటి పేజీ తరువాయి..)

చేయొచ్చు! అంతేకాదనీ, ప్రారంభోత్సవం సందర్భంగా మార్కెట్లోనే ఇతర షోరూంలలో లభించని సరికొత్త 'బంగారు నగల కొనుగోలు పథకం'ను కూడా అందిస్తోందని వారన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆధరణను పొందిన లలితా జ్యువెల్లరి, అని వార న్నారు. అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో, వినియోగదారుల ఆశీస్సులతో ఈ షోరూంలను ఆరంభిస్తుండటం మరింత విశేషం అని అన్నారు. అనంతరం లలితా జ్యూవెలరీ షోరూమ్ అధినేత కిరణ్ కుమార్ మాట్లాడుతూ..తమ బ్రాంచులు "వైజాగ్, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవ రం, భీమవరం, కాకినాడ, చిత్తూరు, నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేట, గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, అనకాపల్లి, గాజువాక, విజయనగరం, తుని, అనంతపురం, కడప, ఒంగో లు, కర్నూలు, నరసారావుపేట,లి అమలాపురం,



నిజామాబాద్, వరంగల్, మిర్యాలగూడ, హైదరాబా ద్లోని కూకట్పల్లి, సోమాజిగూడ, దిల్సుఖ్నగర్, చందానగర్, సుచిత్రాసర్కిల్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆధరణను చూసి.. దక్షిణ భారతదేశం వ్యాప్తంగా మా సేవలు విస్తృతం చేయాలనుకుంటున్నామని అన్నారు .ఖమ్మం, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఎక్కువ స్థాయిలో ప్రజలు మా ఇతర షోరూంలకు వచ్చి నగలు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. తొలుత షోరూమ్ ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,



పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు ప్రారంభించిన అంనంతరం జ్యోతిప్రజ్వలన గావించారు. అనంతరం షోరూమ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మెన్. రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర డిప్యూటి మేయర్ ఫాతిమా జొహారా ప్రసంగించారు.

# విద్యా వ్యవస్థ మెరుగు పడటానికి కృషి చేస్తాను

- టీచర్స్ ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ దయనీయమైన పరిస్థితిలో ఉందని, ఎడ్యుకేషన్ వ్యవస్థను మెరుగుపరచడానికి మరియు ఉపాధ్యాయుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తానని , వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ అన్నారు . అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ పాల్గొని మాట్లాడారు . రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆచార్యులు పరిస్థితి బతకలేక బడిపంతులు అన్న చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు . విద్యా వ్యవస్థ మంచికుంటేనే దేశం బాగుపడుతుందన్నారు .



దేశానికి ముగ్గురు ముఖ్యమని అందులో మొదటిది అన్నం పెట్టే రైతన్న , రెండవది దేశ సరిహద్దు లలో సైనికుడు , మూడవది మానవ వనరులు తయారుచేసే ఉపాధ్యాయులు అని అన్నారు . ప్రభుత్వ , ప్రైవేటు టీచర్ల సమస్యలు , వ్యవస్థ తెలిసిన వ్యక్తిగా వారి సమస్యల పరిష్కారానికి చట్ట సభల్లో పరిష్కరించేందుకు తాను టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలిపారు . యాదవ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రివర్యులు సంగం రెడ్డి సత్యనారాయణ కుమారుడైన సుందర్ రాజు యాదవ్ సామాజిక సేవా కార్యక్రమాలలో చాలా ముందు ఉంటారని , స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్ ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎనిక వెంకటేశ్వరరావు , దుభాకుల వెంకటేశ్వర్లు , చేతుల నాగేశ్వరరావు , మొరి మేకల కోటయ్య , పొదిలి సతీష్ , బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్ , బండార్ ప్రభాకర్ , మల్లేష్ , సత్తి వెంకన్న , లింగరాజు , తుప్పటి రవికుమార్ , జూపూడి నాగార్జున , చంద్రకాని రమణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలంటే అంత చిన్నచూపా..?

- 53శాతం ఉండాల్సిన 46 శాతానికి ఎలా తగ్గిపోతారు...?
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఫైర్
- రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ సర్వేలపై ప్రధాని మోడీని కలుస్తామని ధ్వజం
- బీఆర్ఎస్ ముఖ్యులతో కలిసి సీఎస్‌కు పలు డిమాండ్లతో వినతిపత్రం

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, వీ.శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారితో సమావేశమయ్యారు. ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే అశాస్త్రీయంగా, కాకి లెక్కలతో తప్పులతడకగా ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, వీ.శ్రీనివాస్ గౌడ్ లు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలి రోజుల్లో ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52శాతం ఉంటే, ఈ ప్రభుత్వం వెల్లడించిన నివేదికలో 46 శాతంగా చూపడం పట్ల తమ జాతి ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఈ తప్పువతడకలను



సరిదిద్దేందుకు గాను వెంటనే రీ సర్వే జరిపించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ చట్టం తీసుకువచ్చాకే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారికి శనివారం సాయంత్రం వారు వినతిపత్రం సమర్పించారు. ఆ తర్వాత సచివాలయం మీడియా పాయింట్ వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం నిండు శాసనసభ సాక్షిగా వెల్లడించిన కులగణన నివేదిక బీసీ అవమానపర్చే,అణగదొక్కే కుట్రగా కనిపిస్తున్నదని ఆందోళన చెందారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తున్నదన్నారు. మనదేశంలో జనాభా పెరుగుతుందే తప్ప తగ్గడమనేది జరుగదన్నారు. పార్లమెంట్ లో ప్రతి రోజు రాజ్యాంగం ప్రతిని చేతబట్టుకుని కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీకి తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియదా?అని ఎంపీ రవిచంద్ర ప్రశ్నించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో బీసీలకు సముచిత గౌరవం దక్కిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఎంపీ వద్దిరాజు వివరించారు. బీసీల పట్ల తెలంగాణ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాన్ని బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులం ప్రధాని నరేంద్రమోడీని కలిసి వివరిస్తామని, సమన్యాయం కోసం పార్లమెంటులో బలమైన గళాన్ని వినిపిస్తామని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల మాట్లాడుతూ, గద్దెపై కూర్చుని తమ గూడు కూల్చుతమంటే ఊర్కోబోమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేషజాలకు పోకుండా, మొండితనాన్ని విడనాడి వెంటనే రీ సర్వేకు ఆదేశాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. డెడికేషన్ దే ప్రకటించి సర్వే జరిపించాలని, వివరాలను బహిరంగపర్చి 3 రోజుల ఎటువంటి అభ్యంతరాలు లేనిపక్షంలో తుది నివేదిక రూపొందించాలని కమలాకర్ ప్రభుత్వానికి సలహానిచ్చారు. విలేకరుల సమావేశంలో మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ, జనాభాలో మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందేనని స్పష్టం చేశారు.రాష్ట్ర జనాభాలో బీసీలు 53శాతం ఉంటే, అది కేవలం 46శాతం అంటూ తప్పుడు లెక్కలు చూపి ప్రభుత్వం తమ గొంతు కోసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన హక్కుల సాధనకు, వాటా దక్కించుకునేందుకు బీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని ఆయన చెప్పారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తమ బీసీ జాతి జనాభాను తక్కువగా చూపి అవమానిస్తే, అణగదొక్కాలని చూస్తే సహించబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమిళనాడు తరహాలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 42శాతం రిజర్వేషన్స్ అమలు పర్చాలని, వాటికి చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయాలని గౌడ్ డిమాండ్ చేశారు. ఎంపీ రవిచంద్ర శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ లతో పాటు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, బీఆర్ఎస్ ప్రముఖులు డాక్టర్ ఆంజనేయ గౌడ్, ఉపేంద్రాచారి,కోతి కిశోర్ గౌడ్ తదితరులు సీఎస్ శాంతకుమారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

## స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం ఉండండి : సీపీఐ నేత భాగం



చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

చింతకాని మండలం నేరడ గ్రామంలో సిపిఐ పార్టీ 15వ గ్రామ శాఖ మహాసభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు కామ్రేడ్ భాగం హేమంతరావు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మనతో కలిసి వచ్చే పార్టీలతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని మన పార్టీ వార్డు సర్పంచి ఎంపిటిసి జడ్పిటిసిలలో మనం పోటీ చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి కొండపర్తి గోవిందరరావు సిపిఐ జిల్లా సభ్యులు దూసరి శ్రీరాములు సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు గోగుల ఆదినారాయణ పెరిక ప్రభాకర్ గ్రామ శాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి సహాయ కార్యదర్శిలు మట్టా రవి బాబీ మట్టా వెంకటరావు మట్టా నరేష్ షేక్ బాబు గురుముచ్చు అంతోని గోనుగుంట్ల వెంకన్న గోగుల వెంకన్న షేక్ నాగుల మీరా శ్రీలం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 19 మందితో సిపిఐ నేరడ గ్రామ శాఖ

- గ్రామ శాఖ కార్యదర్శిగా షేక్ దస్తగిరి
- సహాయ కార్యదర్శిలుగా మట్టా రవి, కటిరాల మహేష్



చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

చింతకాని మండల పరిధిలోని నేరడ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపిఐ) గ్రామ శాఖ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యంగా 19 మందితో సిపిఐ నేరడ గ్రామ శాఖను ఎన్నుకోగా, గ్రామ శాఖ కార్యదర్శిగా షేక్ దస్తగిరి, సహాయ కార్యదర్శిలుగా మట్టా రవి, కటిరాల మహేష్, గ్రామ శాఖ కార్యవర్గ సభ్యులుగా కోట వీరయ్య, ఆమదాల వెంకటేష్, గుండెపోగు ప్రభాకర్ , మట్టా ఆదినారాయణ, బండి వెంకటేశ్వర్లు, అన్నపూరెడ్డి వెంకటేశ్వర్లు, మట్టా వెంకటరావు, గోగుల వెంకట్రావు, గోగుల వెంకన్న, షేక్ నాగుల మీరా, వనం అనిల్ , ముల్లగిరి రాము, గొర్రెముచు విజయ్, కోట హుస్సేన్, శ్రీలం రాజ్యలక్ష్మి, చిర్ర ధనలక్ష్మి కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు.

# ఇరవై ప్రజా సమస్యలపై మంత్రి తుమ్మలకు వినతిపత్రం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం అసెంబ్లీ ప్రజా సమస్యలపై వ్యవసాయ, మార్కెటింగ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావుతో విడోయస్ కాలనీ మంత్రి క్యాంపు కార్యాలయంలో సీపీఎం పార్టీ నాయకులు చర్చలు జరిపారు. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇరవై సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వడంలో గత ప్రభుత్వం విఫలం అయింది అని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో వివిధ స్కీమ్స్ పేరుతో దరఖాస్తులు తీసుకొంది అని వెంటనే ఖమ్మం అసెంబ్లీ పరిధిలో అర్హత వున్న వారికి ఇంటి స్థలాలు, ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షలు ఇవ్వడం, మరియు పెన్షన్ లు,



రేషన్ కార్డులు ఇవ్వాలని వారు కోరారు. నగరంలో వివిధ ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం వేలాది కుటుంబాలు వచ్చి నివాసం వుండటంతో గత ఐదు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ పెరిగింది అని ఈ నేపథ్యంలో ప్రధాన రహదారులు వెడల్పు చేయాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. నూతన బస్టాండ్, ముస్తఫా నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని, వాణిజ్య సముదాయాలు వున్న చోట్ల వన్ వే ట్రాఫిక్ ఏర్పాటు చేయాలని కోరారు. బస్సు డిపో రోడ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి సరితా క్లినిక్ సెంటర్ వరకు రోడ్ విస్తరణ చేయాలని, పాత %జూ×% ఆఫీస్ రోడ్, మరియు రైల్వే స్టేషన్ రోడ్, పాత మున్సిపల్ నుంచి వయా రిక్కా బజార్ మీదుగా చర్చి కాంపౌండ్ వరకు, కమాన్ బజార్ రోడ్, పీఎస్ ఆర్ రోడ్ వెడల్పు చేయాలని అదే విధంగా వంటి నగరంలో వివిధ ప్రధానమైన రోడ్ల విస్తరణ చేయాలని కోరారు. ప్రకాష్ నగర్ నుంచి శ్రీనువాస్ నగర్ మీదుగా నూతనంగా వస్తున్న రహదారి మార్పులు చేసి పేదలు వుండే గుడిసెలకు నష్టం జరగకుండా చూడాలని వారు కోరారు. ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి ఆరోపణలు తీవ్రంగా వున్నాయని, సామాన్య ప్రజలకు కార్పొరేషన్ కార్యాలయంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నెలల తరబడి తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది అని, అధికారుల ఆగడాలపై దృష్టి సారించాలి అని కోరారు.

# రెండు లక్షల రుణమాఫీ చేయాలని ధర్నా

తల్లాడ, కెరటం న్యూస్ ప్రతినిధి

తల్లాడ మండలం కుర్నవల్లి ఐఓబి బ్యాంక్ పరిధిలో ఉన్న గ్రామాల రైతులు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ తమకు ఇప్పటివరకు రాలేదని కుర్నవల్లి ఐఓబి బ్యాంకు ముందు తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసి కొద్ది మంది రైతులకు రుణమాఫీ చేసి అందరికీ చేసినట్లు ప్రభుత్వం ప్రకటిస్తుందని ప్రతి గ్రామంలో రుణమాఫీ కాని రైతులు ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం రుణమాఫీ కానీ రైతులను గుర్తించి వారికి రుణ మాఫీ అందేలా కృషి చేయాలని లేనిచో రుణమాఫీ కాని రైతులను సమీకరించి రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతులు ఆదూరి జీవరత్నం కొమ్మినేని ఆదినారాయణ ఆదినారాయణ వర కిషోర్ రెడ్డి నరసింహారావు కట్ట దుర్గారావు ఐలూరు రామ కృష్ణారెడ్డి చలపతి రెడ్డి రామిరెడ్డి వెంకట శేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి శీలం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థులు



ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

రాష్ట్ర స్థాయి డిప్లొమా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో భాగంగా స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఫిబ్రవరీ 11 మరియు 12 తారీఖులలో హైదరాబాద్లోని రామంతాపూర్లో జరుగబోయే పోటీలకు తమ కళాశాల జట్టు ఎంపిక కావడం గర్వానీయమని వారు తెలిపారు. గత నెల కొత్తగూడెం రుద్రంపూర్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో 6 జట్లు పాల్గొనగా తమ కళాశాల జట్టు విజేతగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొనబోయే విద్యార్థులు విజయం సాధించి ఖమ్మం జిల్లా కీర్తిని చాటాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొనబోయే జట్టు విద్యార్థులను యాజామాన్యం కలిసి స్పూర్తిని నింపి విజయాన్ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా౹౹ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా౹౹ యన్. శ్రీనివాసరావు, డిప్లొమా ఎ.ఒ. జహీరుద్దీన్, ఫిజికల్ డైరెక్టర్స్ జగదీష్, శివాజి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం వైరారోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువెలరీని ప్రారంభించారు. వీడియోస్ కాలనీలోని రామాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల ఆరోగ్య మాత చర్చి, ఎస్ఆర్ గార్డెన్స్, ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్, రాం లీలా ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలు ఫాసిస్ట్ శక్తులకు ఊతం...

- ప్రజాస్వామిక శక్తులకు ఆశనిపాతం
- పోటు రంగారావు, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్



శనివారం వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు.. దేశములో పెరుగుతున్న విద్వేష శక్తుల, ఫాసిస్ట్ వర్గాల కుట్రలకు, ఎత్తుగడలకు లభించిన ఊతం. దేశములో ప్రజాస్వామిక శక్తులకు, లౌకిక విలువలకు కలిగిన నష్టం గా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజాప%శీ%దా) భావిస్తున్నది. ముఖ్యంగా దేశములోని మధ్య తరగతి, ఉద్యోగ వర్గాలు ఫాసిస్ట్ శక్తుల సెంటిమెంట్లను, తప్పుడు వాగ్దానాలను, అబద్ధపు ప్రచారాలను , దేశ, విదేశీ కార్పొరేట్ శక్తుల కు ఊడిగం చేసే విధానాలను అర్ధం చేసుకోవడం లో లోపం జరుగుతున్నదని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ భావిస్తున్నది. అలానే ఫాసిస్ట్ శక్తులలో దేశభక్తి ఉందని భ్రమిస్తున్నారని అనిపిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం, లెఫ్టనెంట్ గవర్నర్ ఢిల్లీ ప్రభుత్వాన్ని కదలనీయకుం డా చేయడం, అనేక పోలింగ్ అక్రమాలకు పాల్డటం, ఢిల్లీ ప్రభుత్వాన్ని అవినీతి ప్రభుత్వం గా చిత్రించడానికి అన్ని రకాల సంస్థల ను వాడుకోవడం., దుష్ప్రచరం చేయడం వల్ల 48 శాతం ఓట్లతో 47 సీట్లు సాధించింది. మొత్తం కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ , సీబీఐ తదితర సంస్థలకు, మేనేజ్ డ్ మెయిన్ మీడియా వలన, తరువాత ప్రతిపక్షాల అనైక్యత, 12 ఎండ్ల ఆప్ పరిపాలన కు వ్యతిరేకంగా వచ్చిన సహజ సిద్ధమైన వ్యతిరేక ఫలితం ఇది.ఆప్ అవినీతి, సుపరిపాలన అందిస్తానని అధికారంలోకి వచ్చింది. విద్య, వైద్యం, మురికవాడల్లో మంచినీరు సరఫరా లాంటి కొన్ని సంస్కరణలు చేసింది. కానీ మద్యం పోలిసి లో అది చేసిన తప్పటడుగు, కేజ్రీ వాల్, అతి పోకడలు ఆ పార్టీ కొంప ముంచాయి. ఆప్, కాంగ్రెస్ పార్టీ లు హర్యానా ఎన్నికల తరువాత నైనా పాఠాలు నేర్చుకోకుండా ఇండియా కూటమి ఎవరికి వారుగా పోటీ చేయడం, ఎంఐఎం ముస్లీం ఓట్లను చీల్చడం ఆప్ కొంప ముంచాయి. మొత్తంగా 2 శాతం ఓట్ల తేడాతో బీజేపీ 47 స్థానాలను గెలుచుకుంది. 10 అసెంబ్లీ స్థానాలు 1000 ఓట్ల తేడాతో ఆప్ ఓడిపోయింది. 7 శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీ ఆప్ నీ వోడించడానికి తోడ్పడింది. మొత్తంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశానికి, ముఖ్యంగా ఇండియా కూటమికి కనువిప్పు కావాలి. ప్రజాస్వామిక వాదులు, దేశ భక్తి యుత శక్తుల ఫాసిస్ట్ శక్తుల విషయములో మరింత మరింతగా ప్రజలలో చైతన్యం కలిగించడానికి బాధ్యత తీసుకోవాలి. లేకుంటే దేశం మరింతగా చీకటి లోకి, విద్వేశపు మంటల లోకి జారిపోతుంది. మరిన్ని మణిపూర్ లను, మరిన్ని విద్వేష కల్లోలాను చుడాల్సి వస్తుంది..

# హస్తినలో విజయం... ఖమ్మంలో బీజేపీ సంబరాలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

దేశ రాజధాని న్యూఢిల్లీలో బిజెపి సాధించిన విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మంలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యంగా 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ నాయకత్వంలో ఢిల్లీ పీఠాన్ని 27 ఏళ్ల తర్వాత బిజెపి దక్కించుకోవడం పట్ల బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలో బాణాసంచా కాల్చి బిజెపి జిల్లా కార్యాలయం ఎదుట వేడుక చేసుకున్నారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన బీజేపీ మోర్చా నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన



కార్యదర్శి నున్న రవికుమార్, బిజెపి పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ శీలం పాపారావు,ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య,బిజెపి సీనియర్ నాయకులు ఉపేందర్ రావు, రెంటాల విద్యా సాగర్ రావు, టూ టౌన్ అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు



వీరుగౌడ్, ఓ బి సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రుద్ర గాని మాధవ్ గౌడ్, రఘునాథ పాలెం మండల అధ్యక్షులు గుత్తా వంశీ, జిల్లా ఎస్టీ జనరల్ సెక్రెటరీ మోహన్ రాథోడ్, బిజెపి సీనియర్ నాయకులు జ్యోతుల యుగంధర్ నాయుడు, నాయకులు శంకర్ గౌడ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, బాలాజీ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతనిపు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతి ఔన్నత్యాన్ని పెంపోందించాలి.. తుమ్మల

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ కమ్మ జాతి ఔన్నత్యాన్ని పెంపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత ఔళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ సభ్యులు ఆయనను శనివారం కలిశారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కమ్మ సంఘం సభ్యులు కీలకంగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా సంఘ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఐక్యంగా ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీ భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. సేవా కార్యక్రమంల ద్వారా దేశంలోనే సంఘానికి మంచి పేరు తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ,



సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మల, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, పోతినేని భూమేశ్వర్, తుమ్మలపల్లి నాగేశ్వరావు సంఘ నాయకులు పునుకొల్లు రాంబ్రహ్మం, రావూరి సైదుబాబు, రాంబాబు, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడి పండ్లలో విలువైన పోషకాలు

- **జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూదన్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాలో మామిడి సాగును 32,105 ఎకరాలలో సాగుచేస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఎర్రుపాలెం తదితర మండలాల లో ఎక్కువగా సాగు చేస్తున్నారు. ముఖ్యంగా సాగులో ఉన్న రకాలు బంగినపల్లి , దశేరి, హిమాయత్, తోతపూరి, రసాలు తదితర రకాలను సాగు చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులు మరియు క్రితం పరిస్థితులు దృష్ట్యా రైతులలో వినియోగదారులలో ఈ మామిడి పండ్ల వినియోగం బాగా పెరిగింది. ఎందుకనగా ఈ మామిడి పండ్లలో విలువైన పోషకాలతో పాటు ఖనిజ లవణాలు, విటమిన్లు, పీచు పదార్థం కలదు. తద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి కరోనా తో పాటు ఇతర వ్యాధులను వినియోగదారుల శరీరం తట్టుకుంటాయి. ప్రస్తుతం మామిడి పూత నుండి పిందె దశలో ఉన్నది. ఈ సమయములో ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాల్సినదిగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూదన్ తెలిపారు. పూత నుండి పిందె కట్టే దశలో ఉన్నటువంటితోటలలో నీటి యాజమాన్యం చాలా కీలకం నీటిని తక్కువ మోతాదులో ఇవ్వాలి ఎక్కువ ఇచ్చినట్లయితే తామర పురుగు తేనెమంచు పురుగు బూడిద రోగం సమస్యలు పెరుగుతాయి. 2.కావున 8-15 రోజుల వ్యవధిలలో భూములను పట్టి ఇచ్చుకోవాలి. భూమిలో తేమ ఎక్కువ ఉన్నప్పుడు మామిడి తోటలో గడ్డి దోమ ఎక్కువగా ఉంటుంది దీనివలన ఎలాంటి హాని లేదు. ఈ సమయంలో ప్రధానంగా నాలుగు రకాల సమస్యలు ఉంటాయి a) నిక్కుడు పురుగు(సెమీ లూపర్). b) తేనె మంచు పురుగు c) తామర d) బూడిద రోగం మరియు పక్షి కన్ను తెగులు. 5. వీటి నివారణకు 500 లీటర్ల నీటిలో ఇమిడక్లోప్రిడ్ం ఫిప్రోనేల్ (పోలీసు %వెష%)ఏ100 గ్రాములుంఏమమెక్టింన్ బెంజోయేట్ ఏ250 గ్రాములుంమారినోఏ1



లీటరుం బొరన్20ఏ500 గ్రాములుంహెక్సకోణాజోలుఏ1 లీటరు. కలిపి



చెట్టు అంతా తడిచే విధంగా ఒక్క పిచికారి చేసుకున్నట్లయితే అన్ని రకాల తెగుళ్లు మరియు పురుగుల బెడద తగ్గుతుంది దీనితోపాటు మంచి పిందకట్టు కూడా ఉంటుంది.

**పిందెలు రాలకుండా నీటి తడులు :**

మామిడిలో ఏర్పడిన పిందెలు రాలిపోవడం పెద్ద సమస్య. నీటి ఎద్దడి, హార్మోనులు మరియు పోషక లోపాలవల్ల ఇలా జరుగుతాయి. పిందెలు ఏర్పడే దశలో మరియు తిరిగి 15-20 రోజుల వ్యవధిలో నీటి అవకాశమున్న చోట్ల చెట్లకు 2-3 నీటి తడులివ్వడం మంచి ఫలితాలిస్తాయి. దీనివలన పిందెలు రాలడం తగ్గడమే కాకుండా కాయలు పెద్ద సైజులో నాణ్యంగా ఉంటాయి. కాయలకు మంచి ధర వస్తుంది. నీటి సౌకర్యం లేనిచోట చెట్లకు నీటిని ట్యాంకర్లతో తోలినా ఖర్చుకు మించి ఆదాయం వస్తుంది.



**నాణ్యమైన కాయల కోసం ఎరువుల వాడకం :**

మామిడిలో పిందెలు ఏర్పడి పేరిగే దశలో చెట్ల సైజును బట్టి 500-100 గ్రా. యూరియా, 500%-%1000 గ్రా. పోటాష్ ఎరువులను 2 కిలోలవేపపిండితో కలిపి ప్రతి చెట్టుకూ వేసుకోవడం వలన కాయలు పెదసైజులో వచ్చి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయి.

**ఒక సారి చల్లిన మందులను మరోసారి చల్లకండి**

చీడలనివారణలో ఉత్తమ ఫలితాలకోసం వీలైనంత వరకు ఒకసారి చల్లిన మందులను మరోసారి చల్లకూడదు. దీనవలన పురుగులు మందులను తట్టుకొనే శక్తి సంపాదించుకునే అవకాశముంది. అందుకే పైన ఒక్కో సమస్యకు ఒకటి కంటే ఎక్కువ మందులు సిఫార్సు చేయడం జరిగింది.

**సిఫార్సు చేసిన మందులను సిఫార్సు చేసిన మోతాదులోనే వాడాలి :**

అధిక ఖర్చులు పెట్టి మందులను కొని పంటపై చల్లినప్పుడు అవి చల్లినప్పుడు అవి మంచి ఫలితాలు ఇవ్వాలంటే తప్పనసరిగా సిఫార్సు చేసిన మోతాదులోనే వాడాలి. ఉపయోగించే మందులను కూడా అధికారులు లేదా నిపుణులు సిఫార్సు మేరకు మందులను అడిగి తీసుకోవాలి.ఇందులో వ్యాపారులప్రమేయం లేకుంటే మంచిది. అధికారులు రైతులు సేవకోసమే పనిచేస్తున్నారనే విషయాన్ని రైతులు గుర్తెరిగి, అధికారులసలహాలు పొందుటకు సంకోచించకూ డదు. అవసరమైతే సంబంధిత అధికారులను మరోసారి సంప్రదించి వారి సలహా మేరకు మందులనుమార్చుకోవాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూదన్ మామిడి రైతులకు సూచించారు.

# ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ అపూర్వ విజయం

- **మొన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ, రేపు తెలంగాణ**
- **బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



27 సంవత్సరాల తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం చాలా సంతోషకరమని ఢిల్లీ అయినా గల్లి అయినా ప్రజలు బిజెపితోనే ఉన్నారని, ప్రియతమ ప్రధాని మోడీ మరియు అమిత్ షా సారథ్యంలో పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ దేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చి దిద్దుతున్నారని కాబట్టే ఎక్కడ ఎన్నికలు జరిగిన ప్రజలు బీజేపీని గెలిపిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ కి పెద్ద గాడిద గుడ్డు ఇచ్చారని ఈ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పూర్తిగా తన ఉనికిని కోల్పోయిందని అన్నారు. అదేవిధంగా ఆప్ కంచు కోటలను బిజెపి అభ్యర్థులు బద్దలు కొట్టారని, దేశ ప్రజలచూపు ఇప్పుడు మోడీ పాలన, మరియు బీజేపి వైపు ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజలు వివేకవంతులు, విద్యావంతులు కాబట్టే అవినీతికి వ్యతిరేకంగా ప్రారంభించి, అవినీతి ఉభిలో కూరుకుపోయిన పార్టీని ఓటు అనే చీపురుతో ఓటమి పాలు చేశారని 12 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా దేశ రాజధాని డిల్లీ నీ అభివృద్ధి పదంలో నడపకుండా కేంద్ర ప్రభుత్వం మీద నేపము నెట్టుకుంటూ వచ్చారని ఢిల్లీని అవినీతి మరియు కాలుష్య కోరల్లోకి నెట్టివేశారని అన్నారు. ఇకపోతే దేశవ్యాప్తంగా జోడో యాత్ర మరియు న్యాయ యాత్ర చేసినటువంటి రాహుల్ గాంధీని మరియు కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఇదే ఉత్సాహంతో రేపు తెలంగాణలో జరిగే మూడు ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా విజయ ధంకా మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో అబద్ధపు, అలివికాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం కాలం అయినప్పటికీ ఇప్పటివరకు పథకాలు అమలు చేయకుండా కాలం వెళ్ల బుచ్చుతున్న రేవంత్ రెడ్డి నీ కూడా తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకున్నట్లే తెలంగాణ ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని రాబోయే కాలంలో తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారత పౌరుల గౌరవాన్ని కాపాడటంలో కేంద్రం విఫలం

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**
- **మోడీ, ట్రంప్ దిష్టి బొమ్మలు దహనం**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రపంచ వేదికపై భారత పౌరుల గౌరవాన్ని హక్కులను కాపాడటంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయింది అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం టీపీసీసీ అద్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శ్రేణులతో కలిసి పాత బస్టాండ్ వద్ద మోడీ, ట్రంప్ దిష్టి బొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ.. అక్రమాలకు దారుల పేరుతో 104 మంది



భారతదేశ పౌరుల చేతులకు సంకెళ్లు వేసి పంపించిన ప్రధాని మౌనంగా ఉండడానికి సిగ్గుచేటని ఆరోపించారు. భారతదేశ పౌరుల పట్ల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరించిన తీరును కేంద్ర ప్రభుత్వం ఖండించకపోవడం పట్ల దేశ పౌరులపై ఆయనకున్న ప్రేమ ఏంటో నిరూపితమైందని విమర్శించారు. అమెరికాలోని వీసాలు లేని వలస బ్రజాని కానీ కాళ్లు చేతులకు బేడలు వేసి సైనికు విమానాలు తరలించడం దుర్మార్గమైన చర్య అని ఇది అమెరికా దురహంకార చర్య గా భావిస్తు తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇలాంటి ఆందోళనకరమైన పరిణామాలు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దాసీనంగా నిస్సహాయంగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి క్షమించ రానిదని సొంత పౌరుల పట్ల ధైర్యం మరియు నిబంధన బహిర్గతం చేస్తుందని తెలియజేశారు.

# శ్రీవాణి హై స్కూల్ కల్చరల్ ఫెస్ట్ అదుర్స్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



స్థానిక ఖమ్మం లోని శ్రీవాణి విద్యానికేతన్ హైస్కూల్ కల్చరల్ ఫెస్ట్ ను గుట్టం జగన్ మోహన్ రావు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల నృత్య రీతులు అందరినీ ఆకట్టుకున్నాయి. తల్లితండ్రుల, ఆహ్వానితుల కేరింతల మధ్య ఫెస్ట్ సంబరాలు అంబరాన్ని అంటాయి. కార్యక్రమం లో కల్చరల్ మీట్, స్పోర్ట్స్ మీట్ విజేతలకుబీ అకడమిక్ టాపర్స్ కు పాఠశాల కరస్పాండెంట్ శ్రీ. బి. రామ చందర్ రావు గారు బహుమతులను ప్రదానం చేశారు. కల్చరల్ ఫెస్ట్ విజయవంతం చేసిన విద్యార్థిని, విద్యార్థులకుబీ తల్లిదండ్రులకుబీ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలిపారు.